www.republichindustan.in
RNI REG.NO. TELTEL/2021/83468

# రిపబ్లిక్ హిందుస్థాన్

తెలుగు దినపత్రిక




సంపుటి: 2 సంచిక: 58 | మంగళవారం 23 జూన్ 2026 | ఆదిలాబాద్ | హైదరాబాద్ | ఎడిటర్ : రాటోడ్ రాజు | పేజీలు : 4 | వెల: రూ.2.00



## ఇంటింటికీ ప్రజా ప్రభుత్వ సంక్షేమం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్ 22:** పదేళ్ల గత పాలకుల నిర్లక్ష్యానికి చెక్.. ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు అండమహిళా సాధికారతకు కాంగ్రెస్ పెద్దపీట.. 30 నెలల్లో రూ. 67 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న విప్లవాత్మక సంక్షేమ పథకాల లబ్ధి ప్రతి ఇంటికీ చేరుతోందని, ఈ అద్భుత ప్రగతిని మహిళా కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పిలుపునిచ్చారు.సోమవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా కాంగ్రెస్ సమీక్షా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళా లోకానికి సమాన అవకాశాలు కల్పించడంతో పాటు, వారిని ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం చేయడమే ధ్యేయంగా ఇందిరమ్మ రాజ్యం పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు.




## కీలక సంస్థల భద్రతలో సీఐఎస్ఎఫ్ కు పెను సవాళ్లు

**దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన సంస్థలపై దాడే శత్రువుల ప్రధాన లక్ష్యం ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధం కండి**
**ఆధునిక సాంకేతికతను సమకూర్చుకోండి**
**అవసరమైన అన్ని వనరులను అందించేందుకు కేంద్రం సిద్ధం**
**ప్రపంచంలోనే అత్యాధునిక భద్రతా దళంగా సీఐఎస్ఎఫ్ ను తీర్చిదిద్దుతాం మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేస్తాంసీఐఎస్ఎఫ్‌లో మహిళల భాగస్వామ్యం ప్రశంసనీయం**
**పర్యావరణ పరిరక్షణలో సీఐఎస్ఎఫ్ సేవలు భేష్**
**జవాన్ల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నాం**
**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు**

న్యూఢిల్లీలోని సీజీఓ కాంప్లెక్స్‌లో సీఐఎస్ఎఫ్ నూతన ప్రధాన కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రిప్రస్తుతం ప్రపంచ రాజకీయాలు, భద్రతా పరిస్థితులు అత్యంత సంక్లిష్టంగా మారిన నేపథ్యంలో సీఐఎస్ఎఫ్ కు కొత్త భద్రతా సవాళ్లు ఎదురవుతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ



## సీఎం చంద్రబాబు సమక్షంలో పది సూత్రాల అమలుపై ఎంఓయూ

**అమరావతి 22:** ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల సాధనలో పది సూత్రాల అమలుపై ఎంఓయూ కుదిరింది. కేఆర్ఈఏ యూనివర్సిటీ సారధ్యంలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ రీసెర్చ్ రాష్ట్ర ప్రణాళికా విభాగంతో ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్ర ప్రణాళికా విభాగం ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్, ఐఎఫ్ఎంఆర్ సంస్థ ప్రతినిధులు ఒప్పందాలు మార్చుకున్నారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, వృద్ధిరేటు సాధనలో పది సూత్రాల మిషన్ సెల్స్ ఏర్పాటుతో పాటు పర్యవేక్షణపై ఐఎఫ్ఎంఆర్ పని చేయనుంది. జీరో పావర్టీ, వాటర్ సెక్యూరిటీ, డీప్ టెక్ మిషన్లపై రాష్ట్రంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ రీసెర్చ్ సంస్థ పనిచేయనుంది. పదిసూత్రాల అమలుపై రాష్ట్రస్థాయి కమిటీతో పాటు మిషన్ వర్కింగ్ గ్రూప్ లను ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది.



## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో అన్ని వసతులతో అభివృద్ధి చేయాలి

### కేంద్రమంత్రితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

**న్యూ ఢిల్లీ22:** భారత వాయు సేన (ఎంఈ) ఆధ్వర్యంలో నిర్మించనున్న ఆదిలాబాద్ ఎయిర్పోర్ట్ను అన్ని వసతులతో అభివృద్ధి చేయాలని రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీలోని రక్షణ శాఖ కార్యాలయం కర్తవ్య భవన్లో రాజ్నాథ్ సింగ్ తో భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించినందుకు రాజ్నాథ్ సింగ్ కి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టుల్లో ఒకటైన ఆదిలాబాద్ ఎయిర్పోర్ట్ అభివృద్ధికి సంబంధించి భూ సేకరణ, యుటిలిటీస్ బదలాయింపు అంశాల్లో పూర్తిగా సహకరిస్తామని కేంద్ర మంత్రి కి తెలియజేశారు. ఆదిలాబాద్లో భారతీయ వాయు సేన ఆధ్వర్యంలో రానున్న విమానాశ్రయం దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశమైనందున, దానిని భారీగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహకరిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.



## వెంకన్న కుటుంబానికి ఉద్యోగంతోపాటు ఎక్స్ గ్రేషియా

### మంత్రి పొన్నంప్రభాకర్

**హైదరాబాద్ 22:** భూపాలపల్లి లో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వెంకన్న మృతి బాధాకరమని మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఘటనపై అయన మీడియాతో మాట్లాడారు.

మంత్రి మాట్లాడుతూ వెంకన్న ఇటీవల జగిత్యాల నుండి భూపాలపల్లికి బదిలీ అయి వచ్చారు. యన స్వగ్రామం మహబూబ బాద్ దగ్గర మరిపెడ బంగ్లా. నిబంధనలు ఉల్లంఘించిన హార్వెస్టర్ రవాణా శాఖ కార్యాలయానికి తీసుకొస్తున్న సమయంలో అటు నుండి వస్తున్న టిప్పర్ ఢీకొట్టింది వెంకన్న మృతి చెందారు. రవాణా శాఖ లో ఎన్ఫోర్స్మెంట్ పెంచాం...నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించామని అన్నారు.వెంకన్న మృతిపై నేను జిల్లా కలెక్టర్,ఎస్పీ తో మాట్లాడ..ప్రిన్సిపాల్ సెక్రటరీ తో విచారణకు ఆదేశించాం. ఎం రు ఢిల్లీలో ఉన్నారు ఘటన పై మాట్లాడారు విచారణకు ఆదేశించారూ. వెంకన్న ఆ



## రైతు భరోసా

### సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ 22:** తెలంగాణలోని అన్నదాతలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీపి కబురు అందించింది.ఆర్థిక భారం ఎక్కువైనా సరే ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. ఈనెల 30న ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో జరగనున్న భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ నిధులను విడుదల చేయనున్నారు.ఈ విడతలో మొత్తం 73 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 9,000 కోట్లను జమ చేసేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది.గత యాసంగి సీజన్‌లో కేవలం రెండు ఎకరాల లోపు ఉన్న వారికే పెట్టుబడి సాయం అందించడంతో రైతుల నుంచి కొంత వ్యతిరేకత వచ్చింది. ఈసారి ఆ పరిస్థితి రాకుండా అందరికీ ఒకేసారి నిధులు జమ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఒకవేళ నిధుల కొరత ఏమైనా ఎదురైతే, మొదట ఎకరం చొప్పున ప్రారంభించి, 9 రోజుల్లో పూర్తిగా పంపిణీ పూర్తి చేసేలా వ్యవసాయ శాఖ ప్రత్యామ్నాయ ప్లాన్‌ను కూడా సిద్ధం చేసుకుంది. గత ప్రభుత్వంలా కాకుండా.. ప్రజల సొమ్ము వృథా కాకుండా కేవలం నిజమైన, సాగు చేసే రైతులకే ఈ సాయం అందేలా రేవంత్ ప్రభుత్వం కఠిన నిర్ణయాలు



## నాగర్ కర్నూల్ జిల్లాలో 20 కోట్లతో భారీ వంతెన శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క

**నాగర్ కర్నూల్ జిల్లా జూన్ 22:** నాగర్కర్నూల్ నియోజకవర్గంలోని సిర్సవాడ సమీపంలో దుందుభి వాగుపై రూ.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన వంతెన పనులకు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అనసూయ (సీతక్క) సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, నాగర్కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ సిర్సవాడ, మాదారం, గుడిగానిపల్లి తదితర గ్రామాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వంతెన నిర్మాణం ప్రారంభం కావడం సంతోషకరమని అన్నారు. వంతెన నిర్మాణం



## ఓట్లను తొలగించేందుకే బీజేపీ సర్ తెచ్చింది

### మీనాక్షి నటరాజన్

**హైదరాబాద్ 22:** తెలంగాణ ఓట్లను తొలగించేందుకే బీజేపీ సర్ తెచ్చిందని ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఆరోపించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.గతంలో ఓటు హక్కు ఇచ్చేందుకు సర్ జరిగింది. ఇప్పుడు బీజేపీ కోసమే ఎస్ఐఆర్ నడుస్తోంది. ఓటు హక్కు మాత్రమే కాదు పౌరసత్వాన్ని కూడా తొలగిస్తున్నారు. ఈ దేశ పౌరులను శరణార్థులుగా మార్చే పని చేస్తోంది. బీజేపీ అమానవీయ ప్రయత్నాలను మనమే అడ్డుకోవాలి అని అన్నారు.



## యూపీ లోఘోర అగ్నిప్రమాదం..

### 11 మంది సజీవదహనం

**లక్నో జూన్ 22 :**.యూపీ లక్నోలోని పూర్ణియాలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో 11 మంది మరణించారు. కోచింగ్ సెంటర్ కింద ఉన్న ఫర్నిచర్ షాపులో తొలుత మంటలు చెలరేగి పైకి వ్యాపించాయి. అక్కడున్న కొందరు విద్యార్థులు ప్రాణాలు కాపాడుకోవడానికి కిందికి దూకేయగా మరికొందరు మంటల్లోనే చిక్కుకున్నారు. దీంతో 11 మంది సజీవ దహనమయ్యారు. ఏడుగురిని ఫైర్ సిబ్బంది రక్షించగా వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.



## హుస్నాబాద్ శాతవాహన ఇంజినీరింగ్ కళాశాలకి బాలుర, బాలికల హాస్టళ్ల నిర్మాణానికి ఈసి ఆమోదం

### ఇంజనీరింగ్ కళాశాల అభివృద్ధికి కీలక నిర్ణయం -ఉపకులపతి ఆచార్య ఉమేశ్

**కరీంనగర్22:** ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థుల వసతి గృహాల సౌకర్యాల కల్పనకు కీలక అడుగు పడింది. శాతవాహన విశ్వవిద్యాలయం 86వ కార్యనిర్వాహక మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు, ఇంజినీరింగ్ కళాశాలలో బాలుర, బాలికల హాస్టల్ నిర్మాణ పనులకు అధికారికంగా మొదలుకానున్నాయని ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ తెలిపారు.ప్రతి హాస్టల్ నిర్మాణానికి రూ.7.28 కోట్ల అంచనా వ్యయంతో రెండు బాల, బాలికల వసతి గృహ నిర్మాణానికి మొత్తం 14.56 కోట్లు అంచనా వ్యయం తో పనులను చేపట్టాలని నిర్ణయించి, నిర్మాణ బాధ్యతలను తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (౧ఉఇచిఎఆఅ) కు అప్పగించారు.హుస్నాబాద్ మండలం ఉమ్మాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నెం.132/1లో ఉన్న 36 ఎకరాల ప్రభుత్వ భూమిలో వసతి గృహాల నిర్మాణం

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌ను కలిసి ప్రజా సమస్యలపై వినతిపత్రాలు అందజేసిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు



**మేడ్చల్22:** మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి (మేడ్చల్), మాధవరం కృష్ణారావు, మర్రి రాజశేఖర్ రెడ్డి,కేపీ వివేకానంద, బండారి లక్ష్మారెడ్డి, మేడ్చల్?మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి, ఐఏఎస్ గారిని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు ప్రజా సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పారదర్శకంగా కేటాయించాలని, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద కూడా అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారు నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా:× జి.ఓ. ఎం.ఎస్. నెం.166 ప్రకారం సర్వే నెం.278లో ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి తిరస్కరించబడిన దరఖాస్తులపై పునఃపరిశీలన చేపట్టాలి.× మల్కాజిగిరి నియోజకవర్గంలోని భూదాన్ భూముల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టాలి.× రాజీవ్ రహదారి విస్తరణలో భాగంగా తొలగించాల్సి వస్తున్న హిందూ

# రైతు భరోసా సీఎం రేవంత్ రెడ్డి



మొదటిపేజీ తరువాయి...

తీసుకోబోతోంది. రాష్ట్రంలో ఉన్న 1.50 కోట్ల ఎకరాల భూమిలో సాగుకు పనికిరాని పడావు భూములు, రియల్ ఎస్టేట్ లేఅవుట్లు, కాలువలు, కుంటలు, బీడు భూములు ఉన్న 20 నుంచి 25 లక్షల ఎకరాలను భరోసా జాబితా నుంచి ఇప్పటికే తొలగించనున్నారు. ధనవంతులైన పెద్ద రైతులకు కాకుండా పేద, మధ్యతరగతి రైతులకు లబ్ధి చేకూర్చేలా ఈ వానాకాలం సీజన్ నుంచి 7.20 గుంటల వరకు భూమి ఉన్న వారికే భరోసా సాయం పరిమితం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. 10 ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్నవారిని ఈ జాబితా నుంచి మినహాయించే అవకాశం ఉంది. పత్తి వంటి పంటలు రబీలో సాగు చేయనందున,రైతు భరోసాను కేవలం ఒకే ఒక ప్రధాన ఖరీఫ్ సీజన్‌కే పరిమితం చేయాలా? అనే కోణంలోనూ ప్రభుత్వ పెద్దలు సమాలోచనలు చేస్తున్నారు. ఎన్నికల హామీ ప్రకారం ఎకరానికి రూ. 15 వేలు ఇస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి తిరుగుండదని, అలాగే కౌలు రైతులను ఆదుకునేందుకు ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని కొందరు మంత్రులు సీఎంకు ప్రతిపాదనలు పెట్టారు. ఇకపై రైతు భరోసాలో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా ప్రభుత్వం హైటెక్ టెక్నాలజీని వాడుతోంది. వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో స్విట్జర్లాండ్ దేశానికి చెందిన సార్ మ్యాప్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని శాటిలైట్ చిత్రాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా సర్వే నిర్వహించారు. ఈ సర్వే ద్వారా రాష్ట్రంలో ఏ గ్రామంలో, ఏ సర్వే నంబర్‌లో, ఏ పంట వేశారనేది 95 శాతం ఖచ్చితత్వంతో గుర్తించారు. పైలట్ ప్రాజెక్ట్ కింద జిల్లాకు 5 గ్రామాలను ఎంపిక చేసి ఏఈఓ లతో క్షేత్రస్థాయిలో సర్వే చేయించగా శాటిలైట్ వివరాలు, క్షేత్రస్థాయి వివరాలు ఒక్కటిగానే వచ్చాయి. దీనివల్ల కేవలం పంట సాగు చేసిన వారికే ప్రభుత్వ పథకాలు అందుతాయి. అంతేకాకుండా ప్రకృతి విపత్తుల వల్ల పంట నష్టపోతే నేరుగా నష్టపరిహారం అందించడానికి, విత్తనాలు-ఎరువులు ముందే సిద్ధం చేసుకోవడానికి ఈ డేటా ప్రభుత్వానికి ఎంతో ఉపయోగపడనుంది. ప్రభుత్వం తీసుకోబోతున్న ఈ విప్లవాత్మక మార్పులతో నిజమైన పేద రైతులకు పూర్తి స్థాయిలో భరోసా దక్కనుందని స్పష్టమవుతోంది.

# ఇంటింటికీ ప్రజా ప్రభుత్వ సంక్షేమం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



గత పాలకుల పదేళ్ల నిరంకుశ పాలనలో పేద ప్రజలు ఇళ్ల కోసం ఎదురుచూసి అలసిపోయారని భట్టి విక్రమార్క విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి పేదవానికి ఇల్లు కట్టుకునేందుకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తోందని గుర్తుచేశారు. "గత ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన ఘనత మా ప్రభుత్వానిదే. ఈ ఏడాది కూడా నియోజకవర్గానికి 2,000 చొప్పున ఇళ్లు కేటాయించాం. ఇంకా ఎవరైనా అర్హులు ఉండి ఇళ్లు రాకుంటే మా దృష్టికి తీసుకురండి, వారికి తప్పకుండా మంజూరు చేస్తాం" అని హామీ ఇచ్చారు. పేద పిల్లల ఉన్నత చదువుల కోసం ఫీజు రీఇంబర్స్‌మెంట్‌ను పకడ్బందీగా అమలు చేస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ కింద వంద రోజుల పని కల్పిస్తున్నామని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి...

ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివే విద్యార్థుల డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచినట్లు వివరించారు. రాబోయే రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. పేద కుటుంబాల్లో ఎవరైనా అనారోగ్యానికి గురైతే వైద్యం కోసం ఇల్లు, భూమి, బంగారం అమ్ముకునే దుస్థితి రాకూడదనే ఉద్దేశంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఏకంగా రూ.10 లక్షలకు పెంచామని డిప్యూటీ సీఎం తెలిపారు. దీని ద్వారా పేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా మెరుగైన వైద్యం అందుతోందన్నారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం అహర్నిశలూ శ్రమిస్తోందని కొనియాడారు. ఐదేళ్లలో డ్వాక్రా మహిళలకు లక్ష కోట్ల రూపాయల రుణాలు ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, కేవలం రెండున్నర ఏళ్లలోనే రూ.67,000 కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశామని వెల్లడించారు. వడ్డీ లేని రుణ పరిమితిని సైతం రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచినట్లు పేర్కొన్నారు."మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడమే కాకుండా.. స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేయించి, మహిళలనే ఆ బస్సులకు యజమానులను చేసిన ఘనత మన ప్రజా ప్రభుత్వానికే దక్కుతుంది" అని గర్వంగా ప్రకటించారు. మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్లు, మరియు 2,000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్వహణలో మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు వివరించారు

# కీలక సంస్థల భద్రతలో సీఐఎస్ఎఫ్ కు పెను సవాళు




మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆధునిక యుద్ధాలు కేవలం దేశ సరిహద్దులపైనే కాకుండా, ఒక దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే విద్యుత్ కేంద్రాలు, ఓడరేవులు, విమానాశ్రయాలు, విద్యుత్ గ్రిడ్‌లు, వ్యూహాత్మక సంస్థలు శత్రువులకు ప్రధాన లక్ష్యాలుగా మారుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో దేశంలోని కీలక సంస్థల భద్రతా బాధ్యత మరింత పెరిగిందన్నారు. యుద్ధాల ముప్పులు కేవలం భౌతిక దాడులకే పరిమితం కావడం లేదని, సైబర్ దాడులు, డిజిటల్ విధ్వంసం, డ్రోన్ సాంకేతికత దుర్వినియోగం వంటి హైబ్రిడ్ ప్రమాదం పొంచి ఉందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని సీఐఎస్ఎఫ్ నిరంతరం ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని, ఎలాంటి అత్యవసర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ దిశగా మోదీ ప్రభుత్వం అవసరమైన అన్ని వనరులను సీఐఎస్ఎఫ్ అందించడానికి కట్టుబడి ఉందన్నారు. న్యూఢిల్లీలోని సీజీఓ కాంప్లెక్స్ లో రూ.75.78 కోట్ల వ్యయంతో నిర్మించనున్న కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (అమోఈ) నూతన ప్రధాన కార్యాలయ భవనానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ ప్రవీర్ రంజన్, హోం మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు, వివిధ కేంద్ర సాయుధ పోలీసు దళాల అధిపతులు, సీపీడబ్ల్యూడీ సీనియర్ ఇంజినీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు...ఈ రోజు కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (అమోఈ) చరిత్రలో ఒక మైలురాయి. న్యూఢిల్లీలోని సీజీఓ

మొదటిపేజీ తరువాయి...

కాంప్లెక్స్‌లో సుమారు రూ.75.78 కోట్ల వ్యయంతో నిర్మించబడనున్న ఆధునిక, అన్ని సౌకర్యాలతో కూడిన 9 అంతస్తుల కొత్త సీఐఎస్ఎఫ్ కేంద్ర ప్రధాన కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేసే అవకాశం నాకు లభించింది. హైదరాబాద్‌లోని జాతీయ పారిశ్రామిక భద్రతా అకాడమీ (ఔమోం), తమిళనాడులో సుమారు రూ.60.25 కోట్ల వ్యయంతో నిర్మించిన నివాస సముదాయాలు, బ్యారక్ లు, ఆధునిక శిక్షణ సదుపాయాలను కూడా ప్రారంభించుకున్నాం. ప్రస్తుతం ప్రపంచ రాజకీయాలు, భద్రతా పరిస్థితులు అత్యంత సంక్లిష్టంగా మారాయి. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న యుద్ధాలు, భౌగోళిక రాజకీయ సంక్షోభాలు కొత్త భద్రతా సవాళ్లను మన ముందుంచుతున్నాయి. ఆధునిక యుద్ధాలు కేవలం దేశ సరిహద్దులపైనే కాకుండా, ఒక దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే గ్లోబల్ సప్లై చైన్లపైన, కీలక మౌలిక సదుపాయాలపైనా దాడులు జరుగుతున్నాయి. విద్యుత్ కేంద్రాలు, ఓడరేవులు, విమానాశ్రయాలు, విద్యుత్ గ్రిడ్‌లు, వ్యూహాత్మక సంస్థలు శత్రువుల ప్రధాన లక్ష్యాలుగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో దేశంలోని కీలక సంస్థల భద్రత బాధ్యత సీఐఎస్ఎఫ్ భుజాలపై ఉండటంతో తాజా పరిణామాలతో బాధ్యత మరింత పెరిగింది. ఇప్పుడు ముప్పులు కేవలం భౌతిక దాడులకే పరిమితం కావడం లేదు. సైబర్ దాడులు, డిజిటల్ విధ్వంసం, డ్రోన్ సాంకేతికత దుర్వినియోగం వంటి హైబ్రిడ్ ముప్పులు పెరుగుతున్నాయి. అందువల్ల సీఐఎస్ఎఫ్ నిరంతరం ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని, ఎలాంటి అత్యవసర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. ఈ దిశగా ప్రభుత్వం అవసరమైన అన్ని వనరులను అందించడానికి కట్టుబడి ఉంది. దేశ అవసరాలు మారుతున్న కొద్దీ సీఐఎస్ఎఫ్ బాధ్యతలు కూడా విస్తరిస్తున్నాయి. భారత బ్లూ ఎకానమీ రక్షణ కోసం, అంతర్జాతీయ ఔఖూ కోడ్ కింద సీఐఎస్ఎఫ్‌ను గుర్తింపు పొందిన భద్రతా సంస్థ (ఖీూ)గా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ గుర్తించింది. దీని ద్వారా భవిష్యత్తులో దేశంలోని 72 ఎగుమతి-దిగుమతి ఓడరేవుల భద్రతలో సీఐఎస్ఎఫ్ కీలక పాత్ర పోషించనుంది. హైదరాబాద్‌లోని ఔమోంలో పోర్ట్ సెక్యూరిటీకి సంబంధించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి ఎమ్మెల్యే

**సూర్యాపేట 22:** పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జి వీ హాస్పిటల్ ను స్థానిక సభ్యురాలు పద్మావతి రెడ్డి ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె హెల్త్కేక్పేయించుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూదిన దినాభివృద్ధి చెందుతున్న కోదాడ పట్టణానికి జీ వీ హాస్పిటల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు కోదాడ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మెరుగైన వైద్య సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని డాక్టర్లకు యాజమాన్యానికి సూచించారు. పేదలకు అతి తక్కువ ఖర్చులో నాణ్యమైన వైద్య సేవలను అందించాలన్నారు. వైద్యులు సేవాభావంతో పనిచేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని, రాబోయే రోజుల్లో వైద్యం అంటే కోదాడ గుర్తుకు వచ్చేలా పనిచేయాలని గుర్తు చేశారు. జీవి హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ అత్యాధునిక వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్య సిబ్బంది సేవలు అందుబాటులో ఉంటాయని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ



కార్యక్రమంలో , కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి, కాంగ్రెస్ నాయకులు ఎర్నేని బాబు , కారింగుల అంజన్ గౌడ్,అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు ,మున్సిపల్ కౌన్సి లర్లు, కందుల కోటేశ్వరరావు , కాంగ్రెస్ మహిళ నాయకులు కోదాడ టౌన్ లో ఉన్న వివిధ హాస్పిటల్ డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో అన్ని వసతులతో అభివృద్ధి చేయాలి

భారత వాయు సేన టెర్మినల్తోపాటు ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించనున్న పౌర విమానయాన శాఖకు చెందిన టెర్మినల్ బిల్డింగ్తో పాటుగా కార్గో, ఎంఆర్వో (ఓఖీూ), హ్యాంగర్ (ఊజీనిణజీ) సదుపాయాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేందుకు సహకరించాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రిని కోరారు. ఇటీవల మధ్య ఆసియాలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఎయిర్లైన్స్ తమ హ్యాంగర్లును ఏర్పాటు చేసుకోవడానికి సరైన ప్రదేశాలను అన్వేషిస్తున్నాయని, హ్యాంగర్ ఏర్పాటుకు ఆదిలాబాద్ ఎయిర్పోర్ట్ అత్యంత అనుకూలమైనందున, ఆ దిశగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ కీలకమైన ప్రాజెక్టు ఏర్పాటుకు డీఆర్డీవో / డీఆర్డీఎల్ మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర సమీప ప్రదేశాన్ని ఎంపిక చేసుకున్నందున ఆ ప్రాజెక్ట్ను త్వరగా మంజూరు చేయాలని



ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వెంకన్న కుటుంబానికి

## ఉద్యోగంతోపాటు ఎక్స్ గ్రేషియా

మొదటిపేజీ తరువాయి...

కుటుంబాన్ని ఆదుకుంటాం.. ఈ సమయంలో శవ రాజకీయాలు వద్దు. మైనింగ్ ,గ్రానైట్ , ఫ్లై యాష్ వాహనాలు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశించాం. వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది..కుటుంబానికి ఉ ద్యోగం తో పాటు ఎక్స్ గ్రేషియా ఇస్తాం. రోడ్ సేఫ్టీ పై మేము రోడ్డు భద్రత మాసోత్సవాలు చేసి అవగాహన కల్పిస్తున్నాం. రవాణా శాఖ లో అనేక సంస్కరణలు చేస్తున్నాం.. రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి అనేక చర్యలు తీసుకుంటున్నాం. లైసెన్స్ రావడానికి ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్ట్ చేస్తాం.. ఎవరైనా డ్రైవింగ్ స్కిల్స్ ఉంటేనే వారికి లైసెన్స్ వస్తుంది. వాహనాల వేగం పెరిగింది.. వాహనాల సంఖ్య పెరిగింది.. రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం. మా సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే మా దృష్టి కి తీసుకురండి. వెంకన్న మృతిపై ప్రాథమిక విచారణ జరుగుతుంది .. యాక్సిడెంటల్ ఘటన ఇందులో ఎవరి ప్రమేయం లేదు. ప్రాణాల మీదకు వచ్చేంత ఎన్ఫోర్స్మెంట్ చేయడం లేదని అన్నారు.

# ప్రతిభకు ట్రిపుల్ ఐటీ పట్టం..

**జెడ్.పి.హెచ్.ఎస్ అచలాపూర్ విద్యార్థి ఘన విజయం**
**ఎస్ఎస్ సి లో మండలంలో రెండో స్థానం..**
**ఇప్పుడు ట్రిపుల్ ఐటీలో సీటు సాధించి మరోసారి సత్తా చాటిన హరిచరణ్**



**తాండూర్22:** తాండూర్ మండలం అచలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి చీర్ల హరిచరణ్ ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించి పాఠశాలకు, గ్రామానికి గర్వకారణంగా నిలిచాడని ప్రధానోపాధ్యాయురాలు పీ. ఉమాదేవి తెలిపారు. మార్చి?2026లో నిర్వహించిన ఎస్ఎస్ సీ పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విభాగంలో తాండూర్ మండల స్థాయిలో రెండో స్థానం సాధించిన హరిచరణ్, తాజాగా ప్రకటించిన ట్రిపుల్ ఐటీ ప్రవేశ ఫలితాల్లోనూ సీటు దక్కించుకుని తన ప్రతిభను మరోసారి నిరూపించాడు. ఈ సందర్భంగా హరిచరణ్‌ను పాఠశాల ఎస్ఎంసీ చైర్‌పర్సన్ చిలుకమ్మ, సర్పంచ్ మారిశెట్టి స్రవంతి శ్రీనివాస్, ఉపసర్పంచ్ గట్టు సంతోష్, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ బృందం ఘనంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# హుస్నాబాద్ శాతవాహన ఇంజినీరింగ్ కళాశాలకి బాలుర, బాలికల హాస్టళ్ల నిర్మాణానికి ఈసి ఆమోదం

మొదటిపేజీ తరువాయి...

చేపట్టనున్నారు. ప్రణాళిక, డిజైనింగ్, నిర్మాణ పర్యవేక్షణ, ఈ-టెండర్ ప్రక్రియ నిర్వహణతో పాటు పనులను వేగవంతంగా ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆచార్య ఉమేశ్ ఆదేశించారు. ఈ నిర్మాణాలకు అవసరమైన నిధులను తెలంగాణ ప్రభుత్వం దశలవారీగా విడుదల చేయనుందని, పనులను 2027 జూన్ 30 గడువు నాటికి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ హాస్టళ్ల నిర్మాణం పూర్తయితే హుస్నాబాద్ ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన వసతి సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసం మరింత సులభతరం కానుందని వసతి గృహ నిర్మాణాలకు నిధులు మంజూరు కావడం పట్ల స్థానిక ప్రజాప్రతినిధి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమాత్యులు పొన్నం ప్రభాకర్ కి ధన్యవాదాలు తెలిపారు.

# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌ను కలిసి ప్రజా సమస్యలపై వినతిపత్రాలు అందజేసిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు

మొదటిపేజీ తరువాయి...

దేవాలయాలకు తగిన ప్రదేశంలో పునర్నిర్మాణం చేపట్టాలి.× ఆల్వాల్ మీ సేవా కేంద్రం రోడ్డు విస్తరణలో కోల్పోతున్న నేపథ్యంలో ప్రజలకు సౌకర్యవంతమైన ప్రాంతంలో నూతన మీ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు తెలంగాణ తల్లి విగ్రహం, ప్రొఫెసర్ జయశంకర్ గారి విగ్రహాలను ఏర్పాటు చేయాలి.× ఇటీవల వెంకటాపురం డివిజన్ టెలికాం కాలనీలో విద్యుత్ షాక్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన తండ్రి, కుమార్తె కుటుంబ సభ్యులకు తగిన ఆర్థిక సహాయం అందించాలి. ఈ వినతులపై జిల్లా కలెక్టర్ మను చౌదరి, సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నాగర్ కర్నూల్ జిల్లాలో 20 కోట్లతో భారీ వంతెన శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క

మొదటిపేజీ తరువాయి...

పూర్తయితే గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కావడంతో పాటు విద్యార్థులు, రైతులు, అత్యవసర సేవలు పొందే ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న ఆయన, ఈ వంతెన మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, సర్పంచ్ శ్రీదేవి, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వంతెన నిర్మాణంతో పరిసర గ్రామాల అభివృద్ధికి కొత్త ఊపిరి లభిస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# డీటీవోను ఢీకొన్న టిప్పర్.. అక్కడికక్కడే మృతి





**భూపాలపల్లి22:** వాహనాలు తనిఖీ చేస్తున్న రవాణా శాఖ అధికారిని బొగ్గు టిప్పర్ లారీ ఢీకొట్టింది. దాంతో జిల్లా రవాణ శాఖాధికారి(ఆూ) వెంకన్న అక్కడికక్కడే మృతిచెందారు. ఘటనలో మృతదేహం నుజ్జు నుజ్జైయింది. భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ శివారులోని ఆర్టీవో కార్యాలయం ఎదుట పరకాల ? భూపాలపల్లి హైవేపై ఘటన జరిగింది. మృతుడు వెంక్న 15 రోజుల క్రితమే భూపాలపల్లికి బదిలీ మీద వచ్చారు. పోలీసులు టిప్పర్ డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నారు.

R. HINDUSTAN రిపబ్లిక్ హిందుస్థాన్ తెలుగు దినపత్రిక

# ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలి

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**మంచిర్యాల ప్రతినిధి 22:** యువత ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే విధంగా పట్టుదలతో కృషి చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం జిల్లాలోని మందమర్రి పట్టణంలో ఏర్పాటు చేసిన జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ యువత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. టామ్ కామ్ సంస్థ ద్వారా విదేశాలలో ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో అభ్యర్థులు జర్మన్ భాషను ఇష్టంగా నేర్చుకోవాలని తెలిపారు. ఉద్యోగాలు పొందిన వారు తమ తల్లిదండ్రులను సంతోషంగా చూసుకోవాలని, ఇతరులకు ఆదర్శంగా నిలిచి మరింత మందికి



అవకాశాలు కల్పించేలా కృషి చేయాలని తెలిపారు. విదేశాలలో స్థానిక నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, పనిలో బాస్ మేనేజ్మెంట్ 70 శాతం ఉంటే పని 30 శాతం ఉంటుందని, అభ్యర్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని, జర్మనీలో నైపుణ్యం కలిగిన యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. జర్మనీలో వారానికి కేవలం 32 నుండి 35 గంటల పని సమయం మాత్రమే ఉంటుందని, మిగతా సమయంలో ఇతర నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. యువతలో క్రమశిక్షణ, పట్టుదల, లక్ష్యసాధనపై దృష్టి ఉండాలని, జర్మన్ భాషను నేర్చుకోవడానికి ప్రతిరోజూ సాధన చేయాలని సూచించారు. జర్మనీలో ఉద్యోగం సాధించాలనే స్పష్టమైన లక్ష్యంతో శిక్షణ పొందితే విజయం సాధిస్తారని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ కేంద్రంలో అందిస్తున్న జర్మన్ భాషా శిక్షణను ఏకాగ్రతతో నేర్చుకోవాలని, కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. భాష శిక్షణను నిదానంగా, స్పష్టంగా నేర్చుకోవాలని శిక్షణ కాలం పూర్తి అయ్యేసరికి భాషపై పట్టు సాధించాలని, నైపుణ్యం సంపాదించాలని తెలిపారు. విదేశాలలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుని అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, శిక్షకులు, యువత, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# జిల్లాలో క్రీడల అభివృద్ధికి కృషి..

**మైదానాలు, మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు**
**తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ సోని బాలదేవి**
**ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు ఆదేశం**

**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 22:** జిల్లాలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలదేవి తెలిపారు. క్రీడా మైదానాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కలెక్టర్ కె. హరిత, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, జిల్లా అటవీ అధికారి బాలమణితో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని జనకాపూర్ క్రీడా మైదానం అభివృద్ధికి, అక్కడ అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని



సూచించారు. అలాగే కౌటాల మండల కేంద్రంలోని మినీ స్టేడియం అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు త్వరితగతిన సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కింద 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖలు చేపట్టిన కార్యక్రమాలపై కలెక్టర్ హరిత వివరించారు. శాఖల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులను ఆమె సమావేశంలో వివరించారు. సమీక్ష అనంతరం అధికారులు జిల్లా కేంద్రంలోని జనకాపూర్ క్రీడా మైదానం, ఆదర్శ క్రీడా పాఠశాల మైదానాలను సందర్శించి పరిశీలించారు. మైదానాల అభివృద్ధి, సౌకర్యాల కల్పనపై అధికారులకు పలు సూచనలు చేశారు. అంతకుముందు చేరుకున్న సోనీ బాలదేవికి కలెక్టర్ హరిత పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో జిల్లా క్రీడా యువజన సేవల శాఖ అధికారి అశ్వక్ అహ్మద్తో పాటు క్రీడాశాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో 15 ఫిర్యాదులు స్వీకరణ

**బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు ఎస్పీ నితికా పంత్**

**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 22:** ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ప్రాధాన్యత ఇస్తోందని ఎస్పీ నితికా పంత్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె ఫిర్యాదుదారుల సమస్యలను స్వయంగా విని, చట్టప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 15 ఫిర్యాదులు అందాయని అధికారులు తెలిపారు. ఫిర్యాదుల స్వభావాన్ని పరిశీలించిన ఎస్పీ, సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన సూచనలు చేశారు. ప్రజలు ఎలాంటి పైరవీలు, సిఫార్సులు లేకుండానే



నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవచ్చని ఎస్పీ పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను నేరుగా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు మరింత చేరువగా ఉండి, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తోందని ఎస్పీ తెలిపారు.

# ప్రైమరీ కేంద్రాల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**సీఐటీయూ డిమాండ్.. డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం**

**సిర్పూర్(యు), 22:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రీ ప్రైమరీ (పీఎం శ్రీ) కేంద్రాల ఏర్పాటును ఉపసంహరించుకుని వాటిని అంగన్‌వాడీ కేంద్రాలకు అప్పగించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్ డిమాండ్ చేశారు. సోమవారం సిర్పూర్(యూ) మండల డిప్యూటీ తహసీల్దార్‌కు, ఎంఈఓ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ సంతోష్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ.. ఐసీడీఎస్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. వేతనాలు సకాలంలో అందక ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు జమయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. 2023లో అంగన్‌వాడీ ఉద్యోగులు చేపట్టిన రాష్ట్రవ్యాప్త సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలతో పాటు, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న వేతనాల పెంపు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాల కల్పన ఇప్పటికీ అమలుకాలేదని విమర్శించారు. పదవీ విరమణ ప్రయోజనాలు, మినీ టీచర్ల బకాయిలు, పీఆర్సీ అరియర్లు తదితర చెల్లింపులు సంవత్సరాలుగా



పెండింగ్‌లో ఉండటంతో ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు గ్రాట్యుటీ అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 11 నెలల అరియర్లు, మూడు నెలల పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం అందించిన సెల్‌ఫోన్లు సరిగా పనిచేయడం లేదని, వాటి స్థానంలో అన్ని యాప్‌లు పనిచేసే 5జీ సదుపాయం కలిగిన ఫోన్లు ఇవ్వాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ ఉద్యోగులు కలాదేవి, ఇస్రుబాయి, తీర్థబాయి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# మొహరం పండుగను ప్రశాంత వాతావరణంలో సామరస్యంతో జరుపుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**

**,మంచిర్యాల ప్రతినిధి 22:** మొహరం పండుగను మత సామరస్యంతో ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి మామిడి భగవాన్ రెడ్డి లతో కలిసి వివిధ మండలాల తహసిల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ముస్లిం మత పెద్దలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 26న జరగనున్న మొహరం పండుగను మత సామరస్యంతో శాంతియుత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు.





మొహరం పండుగ పురస్కరించుకొని పీరీల నిర్వహణ, ఊరేగింపు కొరకు సంబంధిత శాఖల సమన్వయంతో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, ఇతర సౌకర్యాలపై శ్రద్ధ వహించాలని, ప్రార్థన సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రార్థనా మందిరాలు, పీరీల దగ్గర పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అంతర్గత రహదారులలో సరైన లైటింగ్ వ్యవస్థ నిర్వహించాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అగ్నిమాపక శాఖ అధికారులు అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలని, జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో గ్యాస్ విషయంలో ఎవరికీ ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిద్దాం

**సిర్పూర్(యు),కెరమెరి 22:** వర్షాకాలం నేపథ్యంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిద్దామని సర్పంచ్ పెందోర్ ఆనంద్ రావు అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పాలకవర్గ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. డ్రైనేజీ పూడిక తీత పనులు, తాత్కాలిక డ్రైనేజీ కాలువలు తీయడం, రోడ్డుపై ఉన్న గుంతలు పుడ్చడం, వర్షపు నీరు ఎక్కడ నిల్వ లేకుండా చూడడం వంటి ముందస్తు జాగ్రత్తలతో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు ప్రతి వార్డులో ప్రత్యేక శుభ్రత కార్యక్రమం నిర్వహించాలన్నారు. ప్రజలు కూడా చెత్తను డ్రైనేజీలో వేయకుండా సహకరించాలని కోరారు. పచ్చదానాన్ని పెంపొందించడానికి హరితహారం కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా మొక్కలు నాటించి వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని చర్చించారు.



పంచాయతీ కార్యదర్శి ఇర్ఫాన్ మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా సమగ్రమైన, పారదర్శకమైన ఓటరు జాబితాలను రూపొందించాలనే లక్ష్యంతో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియ కార్యక్రమం పారదర్శకంగా ఉండేలా అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో ఉండే విధంగా పాలకవర్గం చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకాంత్, వార్డు సభ్యులు ఆత్రం రాజు, గేడం మాన్కు, శుభద్ర, బాంనే శ్రీకాంత్, మీనాక్షి, అబ్దుల్ సమాద్, ఫారిద్, మంజుల మరియు జీపి సిబ్బంది ఉన్నారు.

# నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి

**కాంట్రాక్టర్‌కు నోటీసు జారీకి సూచన**
**ఎంపీడీఓ నాగేష్**
**పీఎం జన్‌మన్ ఇళ్ల తనిఖీ**

**తిర్యాణి 22:** ప్రభుత్వ గృహ నిర్మాణాల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీడీఓ నాగేష్ అన్నారు. భీంజిగూడ గ్రామపంచాయతీ పరిధిలోని బుగ్గగూడ, పంగిడి, భీంజిగూడ గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న పీఎం జన్‌మన్, ఇందిరమ్మ ఇళ్లను సోమవారం ఆయన పరిశీలించారు. పంగిడి గ్రామంలో గిరిజనులకు మంజూరైన పీఎం జన్‌మన్ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యత లోపాలు ఉన్నట్లు గ్రామస్థులు ఫిర్యాదు చేయడంతో పరిశీలించిన ఎంపీడీఓ అసంతృప్తి వ్యక్తం చేశారు. గోడలకు పగుళ్లు రావడం, కాంక్రీట్ మిశ్రమం సరిగా లేకపోవడం, తలుపులు, కిటికీల ఫ్రేములు వంకరగా అమర్చడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని పనులకు బిల్లులు మంజూరు చేయవద్దని, సంబంధిత కాంట్రాక్టర్‌కు నోటీసు



జారీ చేసి లోపాలను వెంటనే సరిదిద్దేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామపంచాయతీ భవనం, అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. పంగిడి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు రిజిస్టర్, మధ్యాహ్న భోజన పథకం రికార్డులు, టీసీ బుక్‌ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోవ దేవీంద్రబాయి, కార్యదర్శి మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్ కోవ విశ్వనాథ్, గ్రామ పెద్దలు టేకం సోము, ఆత్రం పాండు, చిన్నరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి 22:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నూరు పట్టణానికి చెందిన లింగ కృష్ణ తాను టైల్స్, మార్బుల్ వ్యాపారం నిర్వహిస్తున్నానని, అన్ లోడింగ్ సమయంలో హమాలీలు అధిక ధరలు చెబుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన దోమల చంద్రశేఖర్ తన కూతురు మందమర్రి లోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఆరవ తరగతి పూర్తి చేసిందని, మంచిర్యాలలోని వసతి గృహానికి బదిలీ చేయగలరని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నెన్నెల మండలం కోనంపేట గ్రామ రైతులు తమకు ముఖ్యమంత్రి గిరి వికాస్ పథకం కింద మంజూరైన బోర్లకు విద్యుత్ కనెక్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని ఎన్ టి ఆర్ నగర్ కు చెందిన చిలుక పద్మ తాము ఉంటున్న రేకుల ఇల్లు శిథిలావస్థకు చేరుకుందని, ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన మాగంటి సౌభాగ్యవతి తాను భూభారతి పోర్టల్ లో పాస్ పుస్తకం వివరాల సవరణ కొరకు దరఖాస్తు చేసుకున్నానని, దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం అమరవాది కు చెందిన తోటపల్లి లత తన భర్త మరణించినందున జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్నానని, ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం గద్దెరాగడి ప్రాంతానికి చెందిన గొట్టె నరేందర్ బెల్లంపల్లి మండలం బుచ్చయ్యపల్లిలో అనుమతులకు మించి మట్టి తవ్వకాలు జరిగాయని, ఈ విషయమై పూర్తి విచారణ చేపట్టాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం రేండ్లగూడ గ్రామానికి చెందిన సముద్రాల శంకర్ తమ గ్రామంలోని చెరువులపై జరిగిన అక్రమ ఆక్రమణలను తొలగించి చెరువులను పునరుద్ధరించాలని, శాశ్వత రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.అనంతరం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేందర్ రాథోడ్, వైద్యాధికారులతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ నెల 29, 30 తేదీలలో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా 1 వేయి 836 సిబ్బంది 459 బూత్ ల ద్వారా పోలియో చుక్కల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పోలియో వ్యాక్సిన్ సురక్షితమైనదని, అనారోగ్యంగా ఉన్నవాళ్లు కూడా ఈ వ్యాక్సిన్ వేసుకోవచ్చని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా నీటి జనిత, కీటక జనిత వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని, అన్ని శాఖల సమయంతో సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాను పోలియో రహిత, ఆరోగ్య మంచిర్యాల గా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమంలో ప్రతి రంగాన్ని అభివృద్ధి చేస్తున్నాం...

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద



**మంచిర్యాల ప్రతినిధి 22:** ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రతి రంగాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో సామాజిక భవన నిర్మాణం పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, మండల తహసిల్దార్ వనజ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ లతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. జైపూర్ మండల కేంద్రంలో 25 లక్షల రూపాయల 2025-26 సి.ఎస్.ఆర్. నిధులతో సామాజిక భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాల ద్వారా ఆఖరు గింజ వరకు కొనుగోలు చేయడం జరిగిందని, ఈ ప్రక్రియలో కొనుగోలు కేంద్రాల నిర్వహణ, లారీలు, హమాలీల సమస్యల పరిష్కారం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని, రైతులు అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని తెలిపారు. యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయాలని, అవసరం మేరకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, రైతు భరోసా వంటి అనేక పథకాలను అమలు చేస్తూ అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా అర్హత గల నిరుద్యోగ యువతకు మందమర్రి ప్రాంతంలో జర్మనీ భాషపై శిక్షణ అందించి విదేశాలలో ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, సివిల్, ఎలక్ట్రికల్ ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పించే దిశగా కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి నిరుద్యోగి టామ్ కామ్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. త్వరలో అటవీ శాఖ అనుమతులతో నూతన గని ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో 5 వేల మంది స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. లిఅనంతరంలి భీమారం మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 66 లక్షల సమగ్ర శిక్ష నిధులతో చేపట్టిన అదనపు వసతి గదులను మండల తహసిల్దార్ సదానందం, గ్రామ సర్పంచ్, ఇతర అధికారులతో కలిసి ప్రారంభించారు. తరగతి గదిలో చదువుకుంటూ అక్కడే పడుకోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిసి అదనపు వసతి గదుల సౌకర్యం కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. చెన్నూర్, మందమర్రి లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని, చెన్నూర్ మండలం సోమనపల్లి లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులు చేపట్టడం జరిగిందని, చెన్నూర్ లోని డిగ్రీ, జూనియర్ కళాశాలలలో 3 కోట్ల 50 లక్షల రూపాయలతో పనులు చేపట్టి విద్యార్థులకు పూర్తి సౌకర్యాలతో విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఏకాగ్రతతో చదవాలని, ఉన్నత స్థాయిలో నిలిచి తల్లిదండ్రులకు సంతోషం అందించాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ విద్యా సంస్థను నవీకరిస్తూ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, విద్యార్థులు చక్కగా చదివి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. పేద ప్రజలకు విద్య, వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ క్రమంలో చెన్నూర్ మండల కేంద్రంలో చేపట్టిన 100 పడకల ఆసుపత్రిని జూలై 15వ తేదీన ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మందమర్రి ప్రాంతంలో గతంలో ఉన్న 50 పడకల ఆసుపత్రిని పునః ప్రారంభించే దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జైపూర్ లో సి ఎస్ ఆర్ నిధులతో సామాజిక భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో జిల్లాలో దాదాపు 200 ఇండ్లు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని, 8 వేల ఇండ్లు బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగిందని తెలిపారు. భీమారం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థుల సౌకర్యం కోసం అదనపు గదులు నిర్మాణం పూర్తి చేయబడి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలో విద్యార్థుల నమోదు ఎక్కువగా జరుగుతుందని, పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత సంవత్సరం 25 వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాలో వినియోగించడం జరిగిందని, ఈ సంవత్సరం ఇప్పటివరకు 16 వేల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, దశలవారీగా మిగతా యూరియా రావడం జరుగుతుందని, యాప్ ద్వారా రైతులు తమకు అవసరమైన యూరియాను తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తమ పరిధిలోని దుకాణాలను ప్రతిరోజు పర్యవేక్షించడం జరుగుతుందని, రైతు వేదికలలో యూరియా సెంటర్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులకు వ్యవసాయ సాగులో అవసరమైన మెలకువలు, సూచనలను అధికారుల ద్వారా అందించడం జరుగుతుందని, రైతులు సద్వినియోగం చేసుకొని అధిక పంట దిగుబడి పొందాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ విద్య సంస్థలలో సకల సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. 100 మంది కంటే విద్యార్థులు అధికంగా ఉన్న పాఠశాలలలో ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.అనంతరం వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలు అందించి విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, దుప్పట్లు అందజేశారు.చెన్నూర్ మండలం లింగంపల్లిలో అమ్మవారి బోనాలకు జిల్లా కలెక్టర్, జైపూర్ ఎ.సి.పి. లతో కలిసి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.తదనంతరం కోటపల్లి మండలం పారుపల్లి గ్రామంలో లక్ష్మీదేవి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి తన సొంత నిధుల నుండి 1 లక్ష రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. గ్రామంలో అంతర్గత రహదారుల నిర్మాణం కొరకు 15 లక్షల రూపాయలు కేటాయించి భూమి పూజ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో 2 బోర్ వెల్ ఏర్పాటుతో పాటు 2 హైమాస్ లైట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, పారుపల్లి-కోటపల్లి రహదారి నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నిర్మించిన ఇండ్లను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# చెత్తను వేర్వేరుగా వర్గీకరించి గ్రామపంచాయతీ ట్రాక్టర్‌కు అందించాలి

## గోపాల్ నగర్‌లో స్వచ్ఛ తెలంగాణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం



**తాండూర్22:** ప్రతి ఇంటిలో ఉత్పత్తి అయ్యే తడి చెత్త, పొడి చెత్త, సానిటరీ చెత్తతో పాటు ప్రత్యేక హానికరమైన వ్యర్థాలను వేర్వేరుగా వర్గీకరించి గ్రామపంచాయతీ ట్రాక్టర్‌కు అందించాలని గోపాల్ నగర్ సర్పంచ్ గాట్ల నర్సయ్య గ్రామ ప్రజలకు సూచించారు.తాండూర్ మండలంలోని గోపాల్ నగర్ గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ గాట్ల నర్సయ్య ఆధ్వర్యంలో గ్రామస్థులకు ఘనంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణపై ప్రజలకు వివరించి, చెత్తను సరైన విధంగా వర్గీకరించాల్సిన అవసరాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గాట్ల నర్సయ్య మాట్లాడుతూ, తడి చెత్త, పొడి చెత్త, సానిటరీ వ్యర్థాలు, హానికరమైన వ్యర్థాలను వేర్వేరుగా సేకరించడం వల్ల వ్యర్థాల నిర్వహణ సులభతరం కావడంతో పాటు గ్రామ పరిశుభ్రత మెరుగుపడుతుందని తెలిపారు. ప్రతి ఇంటి వద్ద నుంచే చెత్తను వర్గీకరించే అలవాటు పెంపొందించుకోవాలని, దీంతో పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కూడా పరిరక్షించవచ్చని అన్నారు.అలాగే ఏ రకమైన చెత్తను ఏయే కంపోస్ట్ పిట్స్‌లో వేయాలో గ్రామస్థులకు ప్రాక్టికల్‌గా వివరించి అవగాహన కల్పించారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు సిబ్బందికి సహకరిస్తూ, ముందుగానే వేరు చేసిన చెత్తను మాత్రమే అందించాలని కోరారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలందరూ గ్రామపంచాయతీ చేపడుతున్న పరిశుభ్రత కార్యక్రమాలకు సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సౌందర్య, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికలు క్రీడల్లో రాణించాలి

## క్రీడా పాఠశాల సందర్శనలో సాట్స్ వీసీ, ఎండీ డా. సోని బాలదేవి



**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 22:** గిరిజన బాలికలు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (సాట్స్) వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డా. సోని బాలదేవి అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రత్యేక అధికారిగా ఆసిఫాబాద్‌కు వచ్చిన ఆమె సోమవారం జిల్లా కేంద్రంలోని గిరిజన క్రీడా పాఠశాలను సందర్శించారు.కలెక్టర్ కార్యాలయ అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ముగిసిన అనంతరం క్రీడా పాఠశాలకు చేరుకున్న డా. సోని బాలదేవి అక్కడి విద్యార్థి క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో సాధించిన పతకాలు, ట్రోఫీలను పరిశీలించారు. క్రీడాకారిణుల ప్రతిభను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల జీవితాలను మలిచే శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. క్రీడల్లో రాణించడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుందని చెప్పారు. క్రీడా నైపుణ్యాలను మెరుగుపరుచుకుని తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.అనంతరం పాఠశాలలోని శిక్షణా సదుపాయాలు, వసతి గృహాలు, క్రీడా మౌలిక వసతులను పరిశీలించిన సాట్స్ అధికారులు ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# అంగన్వాడీ పిల్లలకు ఏకరూప దుస్తుల పంపిణీ



**సిర్పూర్(యు), 22:** సోమవారం మండలంలోని చింత కర్ర గ్రామ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఏకరూప దుస్తులను గ్రామ సర్పంచ్ పెందోర్ ఆనంద్ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా అంగన్వాడీ చిన్నారులకు యూనిఫారాలను అందజేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ పెందోర్ ఆనంద్ రావు మాట్లాడుతూ చిన్నారుల విద్యాభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు బలమైన పునాది వేస్తాయని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్యతో పాటు ఏకరూప దుస్తులు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రాలకు పంపించి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులకు యూనిఫారాలను అందజేసి వారి ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జ్యోతి కళ , గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో శాశ్వత నివాసాలు

## -ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



**కరీంనగర్ 22:** సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా శాశ్వత నివాసాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. సోమవారం బెజ్జంకి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండలానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు గృహ సదుపాయం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలు శాశ్వత నివాసాలు పొందే అవకాశం కలుగుతుందని చెప్పారు. పేద ప్రజలకు గృహ సదుపాయం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గతంలో ఎన్నో కుటుంబాలు సొంత ఇల్లు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నాయని, ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వారికి శాశ్వత నివాస సౌకర్యం కల్పించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని, లబ్ధిదారులు మంజూరు అయిన ఇళ్లను త్వరితగతిన నిర్మించుకుని కుటుంబాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యమైన గృహ నిర్మాణం చేపట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, తాగునీరు, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పేదల గృహ అవసరాల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని, అర్హులైన ఒక్క లబ్ధిదారుడు కూడా నష్టపోకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండల అభివృద్ధి అధికారి కె.ప్రవీణ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, ఎఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు